89 సీట్లలో నేడే రెండో దశ పోలింగ్

బరిలో రాహుల్, శశి థరూర్, ఓం బిర్లా, హేమమాలిని

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల రెండవ దశ పోలింగ్ శుక్రవారం 13రాష్ట్రాలలోని 89 నియోజకవర్గాలలో జరగనుండగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, శశి థరూర్, నటుడు అరుణ్ గోవిల్ తదితర ప్రముఖులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బిజెపి సిట్టింగ్ ఎంపీలు హేమ మాలిని, ఓం బిర్లా, గజేంద్ర సింగ్ షెకావత్ ఆయా నియోజకవర్గాలలో హ్యాట్రిక్ విజయం కోసం తలపడుతున్నారు. ఏడు దశలలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో భాగంగా తొలి దశ పోలింగ్ గత శుక్రవారం 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 102 స్థానాలలో జరిగింది. సుమారు 65.5 శాతం ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. రెండవ దశ లోక్‌సభ ఎన్నికలు శుక్రవారం జగరనున్నాయి. కేరళలోని మొత్తం 20 సీట్లు, కర్నాటకలోని మొత్తం 28 సీట్లలో 14సీట్లు, రాజస్థాన్‌లో 13 సీట్లు, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్‌లోని చెరో 8 సీట్లు, మధ్యప్రదేశ్‌లోని 7 సీట్లు, అస్సోం, బీహార్‌లోని చెరో 5 సీట్లు, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లోని చెరో 3సీట్లు, మణిపూర్, త్రిపుర, జమ్మూ కశ్మీరులోని ఒక్కో సీటుకు శుక్రవారం పోలింగ్ జరగనున్నది. కేరళలోని వయనాడ్‌కు చెందిన సిట్టింగ్ ఎంపి రాహుల్ గాంధీ మరోసారి ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. సిపిఐ అభ్యర్థి లన్నీ రాజా, బిజెపి అభ్యర్థి కె సురేంద్రన్‌తో రాహుల్ తలపడుతున్నారు. 2019 ఎన్నికలలో 7 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొందిన రాహుల్‌ను ఆ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థి పిపి సునీర్ ఢీకొన్నారు. కాగా..కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,

కోజికోడ్‌లో ఎన్నికల విధులకు బయల్దేరిన పోలింగ్ అధికారులు

మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ కేరళలోని తిరువనంతపురం స్థానాన్ని నాలుగవసారి కైవశం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆయనపై కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్(బిజెపి, పన్నియన్ రవీంద్రన్(సిపిఐ) తపలడుతున్నారు. 2014 నుంచి ఉత్తర్ ప్రదేశ్‌లోని మథుర స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అలనాటి సినీ నటి హేమ మాలిని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ముకేష్ ధంగర్‌ను ఎదుర్కొంటున్నారు. రాజస్థాన్‌లోని కోట స్థానానికి 2014 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రస్తుత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రహ్లాద్ గుంజల్‌ను ఢీకొంటున్నారు. అదే విధంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ స్థానం నుంచి మూడోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయనపై కాంగ్రెస్ అభ్యర్థి కరన్ సింగ్ జోహియార్దా పోటీ చేస్తున్నారు. బెంగళూరు సౌత్ నుంచి పోటీ చేస్తున్న బిజెవైఎం జాతీయ అధ్యక్షుడు, సిట్టింగ్ ఎంపి తేజస్వి సూర్య కాంగ్రెస్ అభ్యర్థిని సౌమ్యా రెడ్డితో తలపడుతున్నారు. కాగా..ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ గడచిన 30 ఏళ్లుగా బిజెపి కంచుకోటగా నిలిచిన రాజ్‌నంద్‌గావ్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. ఆయనపై బిజెపి సిట్టింగ్ ఎంపి సంతోష్ పాండే పోటీ చేస్తున్నారు. 2004 నుంచి మీరట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాజేంద్ర అగర్వాల్‌ను తప్పించిన బిజెపి ఈసారి టివి రామాయణ్ సీరియల్‌లో రాముడిగా నటించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న అరుణ్ గోవిల్‌ను అభ్యర్థిగా బరిలోకి దింపింది. ఇలా ఉండగా కేరళలోని అలప్పుళ సీటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. ఇక్కడి నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికలలో ఈ ఒక్క స్థానాన్ని మాత్రమే కాంగ్రెస్ కోల్పోయింది. ఇక్కడ సిపిఎం గెలిచింది. 2019 వరకు ఈ స్థానాన్ని వేణుగోపాల్ వరుసగా గెలుచుకుంటూ వచ్చారు. 1996, 2001, 2006లో వరుసగా మూడుసార్లు ఇక్కడి నుంచి ఆయన గెలుపొందారు. తిరిగి 2009, 2014లో ఇక్కడి నుంచే వేణుగోపాల్ గెలుపొందారు. ఆయనకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా పార్టీ ప్రమోషన్ ఇవ్వడంతో 2019లో ఆయన పోటీ చేయలేదు. కాగా..సినీ నటుడు సురేష్ గోపి బిజెపి అభ్యర్థిగా కేరళలోని త్రిసూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థులుగా కె మురళీధరన్(కాంగ్రెస్), విఎస్ సునీల్ కుమార్(సిపిఎం) బరిలో ఉన్నారు.

మే 27న ఎంఎల్‌సి ఎన్నిక

మన తెలంగాణ / హైదరాబాద్ : వరంగల్, నల్లగొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్ గురువారం విడుదల అయ్యింది. మే 2న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా మే 9 వరకు నామినేషన్లకు అవకాశం కల్పించారు. మే 10న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు మే13వరకు గడువు కేటాయించారు. గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పోలింగ్ మే 27న జరగనుంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుంది. జూన్ 5న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు. జనగామ ఎంఎల్‌ఎగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచిన తర్వాత ఈ స్థానానికి ఆయన రాజీనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే.

మానవత్వం చాటుకున్న రేవంత్

హృద్రోగిని అంబులెన్స్‌లో పంపిన సిఎం

మనతెలంగాణ/హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. గురువారం రాత్రి రాజేంద్రనగర్‌లో జరిగిన కార్నర్‌మీటింగ్‌కు హాజరైన ఓ వ్యక్తికి గుండెపోటు రావడంతో వెంటనే స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి తన కాన్వాయ్‌లో ఉన్న అంబులెన్స్‌లో ఆ వ్యక్తిని ఆస్పత్రికి పంపించి అతని ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటనను చూసిన ప్రతి ఒక్కరూ సిఎం రేవంత్ చేసిన పనికి ఆయన్ను అభినందిస్తున్నారు.

శ్రీశైలం వెళ్లే భక్తులకు ఆర్‌టిసి గుడ్‌న్యూస్

శ్రీశైల పుణ్యక్షేత్రానికి రాజధాని ఎసి బస్సులు

జెబిఎస్ నుంచి రూ.524లు, బిహెచ్‌ఇఎల్ నుంచి రూ.564ల టికెట్ ధర

మనతెలంగాణ/హైదరాబాద్ : శ్రీశైలం వెళ్లే భక్తులకు ఆర్‌టిసి గుడ్ న్యూస్ చెప్పింది. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం శ్రీశైల పుణ్యక్షేత్రానికి రాజధాని ఎసి బస్సులను ఆర్‌టిసి నడుపుతోంది. హైదరాబాద్ నుంచి ప్రతిగంటకో బస్సును భక్తులకు అందుబాటులో ఉంచింది. ఈ బస్సుల్లో జేబిఎస్ నుంచి రూ.524, బిహెచ్‌ఈఎల్ నుంచి రూ.564 టికెట్ ధరను నిర్ణయించింది. ఆధునిక హంగులతో ఘాట్ రోడ్డుకు తగ్గట్టుగా ఈ రాజధాని ఎసి బస్సులను ప్రత్యేకంగా సంస్థ తయారు చేయించింది. వేసవిలో చల్లదనం అందించే ఈ బస్సులను వినియోగించుకొని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని సంస్థ సూచిస్తోంది. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం http://tsrtconline.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఆర్టీసి పేర్కొంది.

ఐపిఎల్ టికెట్ల పేరుతో సైబర్ మోసాలు

క్రికెట్ల అభిమానులు జాగ్రత్తగా ఉండాలి : సజ్జనార్

మనతెలంగాణ/హైదరాబాద్ : ఐపిఎల్ టికెట్ల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని, క్రికెట్ల అభిమానులు జాగ్రత్తగా ఉండాలని టిఎస్ ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ సూచించారు. సైబర్ నేరాగాళ్లు ఐపీఎల్ టికెట్లు కావాలా? అని సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పోస్టు చేస్తున్నారని హెచ్చరిస్తూ ట్విట్టర్ వేదికగా ఓ వీడియోను ఎండి విసి సజ్జనార్ పోస్ట్ చేశారు. క్రికెట్ అభిమానులారా.. జాగ్రత్త! ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్,హైదరాబాద్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగే ఐపిఎల్ మ్యాచ్ టికెట్లు ఉన్నాయంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఫేక్ రీల్స్, స్టోరీలు చక్కర్లు కొడుతున్నాయని ఆయన తెలిపారు. ఎస్‌ఆర్‌హెచ్ వర్సెస్ ఆర్సీబి మ్యాచ్‌కు విపరీతమైన డిమాండ్ నేపథ్యంలో టికెట్ల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని, ఇలాంటి పోస్టుల పట్ల క్రికెట్ అభిమానులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ లింక్‌లపై అసలు క్లిక్ చేయొద్దని, క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే మీ బ్యాంకు ఖాతాల్లోని నగదు గుల్లవుతుంది జాగ్రత్త! అని క్రికెట్ అభిమానులను ఆయన హెచ్చరించారు.

కాళేశ్వరంపై విచారణ షురూ

- రెండు, మూడు రోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తాం
- నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం
- కాళేశ్వరం కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్
- కమిషన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : రెండు, మూడు రోజుల్లో కాళేశ్వరంపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తామని సుప్రీంకోర్టు మాజీ జస్టిస్, కాళేశ్వరం కమిటీ చైర్మన్ పి. చంద్రఘోష్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ గురువారం ప్రారంభమైంది. వారికి కేటాయించిన బిఆర్‌కె భవన్‌లో కమిషన్ తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ శాఖ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావులు హాజరయ్యారు. మేడిగడ్డపై కమిషన్‌కు నోడెల్ టీం పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించింది. మేడిగడ్డకు సంబంధించిన డాక్యుమెంట్‌ను కమిషన్‌కు ప్రభుత్వం ఇవ్వనుంది. ఈ సందర్భంగా చంద్రఘోష్ మాట్లాడుతూ నిపుణుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని విచారిస్తామన్నారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్, కాగ్ రిపోర్టులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఇంజనీర్లు, ఎన్డీఎస్ఏ అథారిటీతోను సమావేశం అవుతామని, టెక్నికల్ అంశాలను పరిగణలోకి తీసుకొని విచారిస్తామని ఆయన స్పష్టం చేశారు. తాను స్వతహాగా ఇంజనీర్‌ను కాదనీ, తనకు అందరి సహాయ, సహకారాలు అవసరమని మాజీ జస్టిస్ పి. చంద్రఘోష్ అభిప్రాయపడ్డారు. తాను ముఖాలను చూసి విచారణ చెయ్యనని, లీగల్ అంశాల ఆధారంగానే విచారణ జరుపుతామని ఆయన అన్నారు. బ్యారేజీలతో సంబంధం ఉన్న అందరినీ కలుస్తామని, తమకు కావాల్సిన సహాయ, సహకారాలను తీసుకొని విచారణ జరుపుతామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామని, ఏదైనా ఇబ్బంది అయితే స్టే వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇవ్వాల్సి వస్తే ఇస్తామన్నారు. సెకండ్ విజిట్‌లో మేడిగడ్డ గ్రౌండ్‌కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైతే అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇచ్చారు, దానివల్ల చాలా విషయాలను తెలుసుకున్నానని ఆయన తెలిపారు. నివేదికల ఆధారంగానే విచారణ కొనసాగుతుందని, దాంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుంటామని ఘోష్ పేర్కొన్నారు.

జస్టిస్ చంద్రఘోష్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ

కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ పి. చంద్రఘోష్‌తో ఇరిగేషన్ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అక్రమాలపై కమిషన్ విచారణ ప్రారంభం కావడంతో కమిషన్‌ను మంత్రి ఉత్తమ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రఘోష్ కమిషన్‌కు కాళేశ్వరం అంశాలను వివరించారు. వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని కమిషన్‌కు మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కమిషన్ అడిగిన వివరాలు, కమిషన్‌కు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ, సహకారాలు ఉంటాయని ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు.

మర్యాద పూర్వకంగా కలిశా...

అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ మాజీ జస్టిస్ చంద్రఘోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడిషియల్ విచారణ చీఫ్ జస్టిస్‌గా చంద్రఘోష్ ఉన్నారని మంత్రి తెలిపారు. మేడిగడ్డ నిజానిజాలు తేల్చడానికే ప్రభుత్వం కమిషన్‌ను వేసిందన్నారు. చంద్రఘోష్ లీగల్ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరంపై జ్యుడిషియల్ విచారణ మొదలైందన్నారు. ఎన్డీఎస్ఏ నుంచి మరో నాలుగైదు రోజుల్లో తాత్కాలిక నివేదిక వస్తుందని ఆయన చెప్పారు. మేడిగడ్డ అంశంపై ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగానే కార్యాచరణ ఉంటుందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అవకాశం ఉంటే బ్యారేజీలకు మరమ్మతులు చేసి వచ్చేన్‌లో ఉపయోగంలోకి తీసుకురావాలని చూస్తున్నామన్నారు.

హరీశ్‌ను సాగనంపే పనిలో కెసిఆర్ : పరిగి ఎంఎల్‌ఎ

మన తెలంగాణ / హైదరాబాద్ : హరీశ్‌రావును కెసిఆర్, కెటిఆర్ బయటికి పంపే పనిలో ఉన్నారని పరిగి ఎంఎల్‌ఎ రామ్మోహన్ రెడ్డి అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి సవాలు చేసే స్థాయి హరీశ్‌రావుకు లేదని ఆయనన్నారు. సిఎం ఆగస్ట్ నెలలో ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. మీరు తెలంగాణను ఆగం చేశారని, ఇప్పుడు నాలుగు నెలలకే ఆగుతలేరని, 15 రోజులకే రోడ్డెక్కిండ్రని అన్నారు. కెసిఆర్ నిన్ను నమ్ముతాడా అని ఆయన హరీశ్‌రావును ప్రశ్నించారు. ఆగస్ట్ 15 న మూటా ముల్లె సర్దుకొని పెట్టుకో ఫామ్ హౌస్ కు వెళ్లడానికి అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, హరీష్ రావు నీకు దమ్ముంటే మెదక్ పార్లమెంటును గెలిపించుకోవాలని సవాలు విసిరారు. మీ అక్రమాలపై విచారణ జరుగుతోంది గుర్తుపెట్టుకొని మాట్లాడాలన్నారు. విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని ప్రగతిశీల మార్గంలో తీసుకెళ్తున్నామని, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, ఇప్పటికే కొన్ని చేశాం, లోక్ సభ ఎన్నికల తర్వాత మిగిలినవి చేస్తామని ఆయన చెప్పారు. కెసిఆర్ భయాందోళనలో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు పార్టీ వీడకుండా ఉండడానికే అలా మాట్లాడుతున్నారని, కెసిఆర్ తో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరు టచ్ లో లేరని ఆయన స్పష్టం చేశారు. హరీష్ సవాల్ వేసే ముందు ఒక్కసారి ఆలోచించుకోవాలని తన స్థాయి ఎమ్మెల్యే స్థాయి, నీకు నేను సరిపోతా సీఎం ఎందుకు అని అన్నారు.

రాజీనామాకు సిద్ధమేనా?

రుణమాఫీ, ఆరు గ్యారెంటీలపై సిఎంకు మరోసారి హరీశ్ సవాల్

మనతెలంగాణ/మెదక్ ప్రతినిధి : గడిచిన పాతికేళ్ల నుంచి ఉద్యమాల ఖిల్లా మెదక్ జిల్లాపై గులాబీ జెండా ఎగురుతుందని మరోమారు ఈ గడ్డపై గెలిచి బీఆర్ ఎస్ జెండాను ఎగరవేస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు దీమా వ్యక్తం చేశారు. గురువారం మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నామినేషన్‌ను భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ద్యాన్‌చంద్ చౌరస్తా నుంచి శివాజీ చౌక్ వరకు కార్యకర్తలతో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.... పంద్రాగస్టు లోపు రుణమాఫీ, ఆరు గ్యారంటీల అమలు చేయకపోతే లిల్లీపుట్ సీఎం రేవంత్ రాజీనామాకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఒకవేళ రుణమాఫీ, ఆరు గ్యారంటీలు పంద్రాగస్టు లోపు నేరవేరిస్తే తాను రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు. గడిచిన పది సంవత్సరాలలో కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఉమ్మడి పది జిల్లాలను ప్రజలకు పరిపాలన చేరువయ్యే విధంగా 33 జిల్లాలుగా చేసి సమీకృత కలెక్టరేట్‌లతోపాటు ఎస్పీ కార్యాలయం, ఫోర్‌లైన్ రహదారులతోపాటు పట్టణాలను సుందరీకరించి అభివృద్ధి పథంలో నిలపామన్నారు. తమ పాలనలో ఇంత అభివృద్ధి జరిగినా సిఎం ఏం అభివృద్ధి చేశావంటూ కెసిఆర్‌ను ప్రశ్నిస్తున్నాడని ఎద్దేవా చేశారు. గతంలో ఎంపీ అభ్యర్థి నామినేషన్ వేయాలంటే సంగారెడ్డిలో వేసేవాళ్లం, కానీ ఇప్పుడు మెదక్ అభ్యర్థి మెదక్ కలెక్టరేట్‌లోనే నామినేషన్ వేస్తున్నాడు. ఈ ఘనత సాధించింది కెసిఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. ఇందిరా గాంధీ హయాంలో బిహెచ్‌ఇఎల్ వచ్చిందని పచ్చి అబద్ధాలాడావు, బీహెచ్‌ఇఎల్ వచ్చింది 1952లో మెదక్ నుంచి ఇందిరాగాందీ గెలిచి 1980లో అలాంటప్పుడు బీహెచ్‌ఈఎల్ రాకలో ఇందిరాగాంధీ ప్రమేయం ఏంటని ప్రశ్నించారు. మెదక్‌ను జిల్లా కేంద్రంగా చేస్తానని మోసం చేసిన చరిత్ర ఇందిరాగాంధీది. కానీ ఈ ప్రాంతవాసుల కళను నేరవేర్చింది కేసీఆర్ అని గుర్తు చేశారు. జిల్లాల ఏర్పాటుతో మెడికల్ కళాశాల కూడా తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. మెదక్ అభివృద్ధిపై మాట్లాడే హక్కు సీఎం రేవంత్‌రెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్ గెలిచి నాలుగు నెలల గడిచినప్పటికీ ఇచ్చిన హామీలు నేరవేర్చక అభివృద్ధిపై ప్రశ్నిస్తే పేగులు మెడలేసుకుంటామంటూ సీఎం స్థాయిని మరిచి రేవంత్ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఓట్ల కోసం దేవుళ్లపై ప్రమాణం చేస్తూ మరోసారి ప్రజలను మోసంచేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని హరీష్‌రావు అన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

ఆరుగురి దుర్మరణం

- కోదాడ జాతీయ రహదారిపై దుర్ఘటన
- అతివేగమే కారణం : జిల్లా ఎస్‌పి

మన తెలంగాణ/ కోదాడ : సూర్యపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. కోదాడ పట్టణ శివారులోని శ్రీరంగాపురం వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమిర్యాలకు చెందిన శ్రీకాంత్ (30) గత పది ఏళ్లుగా హైదరాబాదులో కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ, జీవనం గడుపుతున్నాడు. అతనికి భార్య నాగమణి ఇద్దరు పిల్లలు లాస్య(4), లావణ్య(2) ఉన్నారు. లాస్యకు విజయవాడ గుణదలలో చెవులు కుట్టించే వేడుకకు హైదరాబాద్ నుండి శ్రీకాంత్ కుటుంబంతో పాటు బంధువులు మాణిక్యమ్మ (48), చందర్రావు (50), కృష్ణంరాజు (34), స్వర్ణకుమారి (33) పిల్లలు కౌశిక్, కార్తీక్ బయలుదేరారు. మొత్తం పది మంది కారులో విజయవాడకు వెళ్తుతుండగా.. కోదాడ పట్టణ శివారులోని శ్రీరంగాపురం వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్రీకాంత్ అతని కుమార్తె లాస్య,అత్త మామలైన మాణిక్యమ్మ, చందర్రావు, బామరిది కృష్ణంరాజు, చెల్లెలు స్వర్ణ అక్కడికక్కడే మృతిచెందగా మృతుడు శ్రీకాంత్ భార్య నాగమణి అతని కుమార్తె లావణ్యతో పాటు బంధువుల పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాను పోలీసులు కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు.

ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగపురం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు సిఎం సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను సిఎంఆదేశించారు.

మిన్నంటిన రోదనలు

మృతుడు శ్రీకాంత్ స్వగ్రామం చిమిర్యాల గ్రామం నుండి బందువులు పెద్ద ఎత్తున కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. వేడుక ముచ్చట తీరకముందే తమ వారి బతుకులు గాలిలో కలిసిపోవడంతో బంధువులు రోదిస్తున్న తీరుతో హాస్పిటల్ ప్రాంగణంలో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకెళుతున్నప్పుడు పలువురు ఉద్వేగానికి లోనయ్యారు.

గోవిందపురం గ్రామంలో విషాదఛాయలు

ఖమ్మం జిల్లా బొనకల్ మండలం గోవిందాపురం గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో గ్రామస్తులంతా ఒకసారిగా కన్నీరు మున్నీరయ్యారు. అనాధలైన కార్తీక్, కౌశిక్‌లను చూసి భాగ్వేదానికి గురైయ్యారు. అటు తల్లిదండ్రులు నాయనమ్మ, తాతయ్యలు చనిపోవడంతో ఆ పిల్లలకు దిక్కు ఎవరంటూ గ్రామస్తులు కన్నీరు పెట్టుకున్నారు.

ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డి స్పందన

ప్రమాద సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, రోడ్లపై జరుగుతున్న ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందేలా చూస్తామని ఎంఎల్‌ఎ పద్మావతి చెప్పారు. అతి త్వరలో కోదాడ పట్టణంలో ట్రామా కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తామని, అనివార్య కారణాల వల్ల రోడ్డు మీద నిలిచిపోయిన వాహనాలకు సంబంధించి హైవే పై పెట్రోలింగ్ వ్యవస్థ అలెర్ట్‌గా ఉండేలా ఆదేశాలు ఇస్తానని తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, బ్లాక్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710. బ్రాంచ్ ఆఫీస్ వరంగల్-1

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుబడినది),** భారత కంపెనీల చట్టము 1956 క్రింద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలతో వ్యవహరిస్తున్న కంపెనీగా విలీనమై మరియు నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, **నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, బ్లాక్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 మరియు బ్రాంచ్ ఆఫీస్ వరంగల్-1 (ఇకపీదట కంపెనీ/లెండర్‌గా రిఫర్ చేయబడును)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులోని తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు. రుణగ్రహీత